# ఎవరెన్ని కుట్రలు చేసినా బీఆర్‌ఎస్‌దే గెలుపు

- ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి
- బీఆర్‌ఎస్‌లో పెద్ద సంఖ్యలో చేరికలు



గులాబీ కండువా కప్పి బీఆర్‌ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే సైదిరెడ్డి

హుజూర్‌నగర్, నవంబర్ 22 : ఎవరెన్ని కుట్రలు చేసినా నియోజకవర్గంలో విజయం తనదేనని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆయన సమక్షంలో మేళ్లచెర్వుకు చెందిన శివాలయం మెంబర్ శ్రీనివాసచారి, రేవూరు గ్రామ పంచాయతీ వార్డు మెంబర్ జానిమియాతో పాటు 20కుటుంబాల వారు బీఆర్‌ఎస్‌లో చేరారు. గరిడేపల్లి మండల వైఎస్‌ఆర్‌టీపీ మండలాధ్యక్షుడు కొణతం రాంరెడ్డి, నేరేడుచర్ల వైఎస్‌ఆర్‌టీపీ పట్టణాధ్యక్షుడు కుక్కడపు ఉపేందర్‌గౌడ్ ఆధ్వర్యంలో 18కుటుంబాల వారు, చింతలపాలెం నుంచి వైఎస్‌ఆర్‌టీపీకి చెందిన 12కుటుంబాల వారు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి జరుగని అభివృద్ధిని నాలుగేండ్లలో చేసి చూపించానన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేసినట్లు తెలిపారు. ప్రజలంతా బీఆర్‌ఎస్ వైపే ఉన్నారని, తాను భారీ మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. పార్టీలో చేరిన వారిలో ఖాసీం, నాగుల్‌మీరా, ఖాసీం, శిలార్, చాంద్‌పాష, రసూల్, మీరాబీ, యాకుబీ, నజియా, సీమ, నీమ్, నూర్‌బీ, కౌసర్, అరుణ, సులోచన, మీక్షిత, మీరణ, రమ, అక్రమ్, ఖాజా, సోమ్మచంటి, జోజీబాబు, అనిఫ్, లాల్, ఇమామ్, వెంకట్‌రెడ్డి, హజీజ్, జాను, దస్తగిరి, మౌలాలి, జానిమియా, సైదా ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

## ముదిరాజ్‌ల అభ్యున్నతికి బీఆర్‌ఎస్ కృషి

- తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్

నేరేడుచర్ల, నవంబర్ 22 : సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలోని ప్రభుత్వం ముదిరాజుల అభ్యున్నతికి కృషి చేస్తున్నదని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండ్లపల్లి శ్రీనివాస్ అన్నారు. నేరేడుచర్లలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఐదేండ్లలో రూ.500కోట్లతో ఉచితంగా చేప పిల్లలు పంపిణీ చేసిన ఘతన సీఎం కేసీఆర్‌కే దక్కిందన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ముదిరాజ్ సోదరులకు సీఎం కేసీఆర్ అండగా ఉంటూ వస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వాలు ముదిరాజ్, మత్స్యకార సోదరులను ఓటు బ్యాంకుగానే చూశాయని విమర్శించారు. ప్రస్తుతం సీఎం కేసీఆర్ దూరదృష్టితో మత్స్యకార, ముదిరాజుల ఆర్థిక బలోపేతానికి ఎంతో కృషి చేశారన్నారు. చేపలు మార్కెటింగ్ చేసుకోవడానికి ఫోర్ వీలర్, టూ వీలర్ వాహనాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని కొనియాడారు. ఒకప్పుడు చేపలను వేరే రాష్ట్రాల నుంచి దిగుమతి చేసుకునే వారమని, ప్రస్తుతం సీఎం కేసీఆర్ దూరదృష్టితో రాష్ట్రం నుంచి ఇతర దేశాలకు ఎగుమతి చేసే స్థాయికి ఎదిగామన్నారు. ముదిరాజ్‌ల అభ్యున్నతికి కృషి చేస్తున్న బీఆర్‌ఎస్‌కు మద్దతుగా నిలవాల్సిన బాధ్యత మనపైన ఉందన్నారు. సమావేశంలో సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బల్ల సత్తయ్య, రాష్ట్ర కార్యదర్శి బోళ్ల వెంకట్, మిర్యాలగూడ మున్సిపల్ మాజీ చైర్మన్ మెరుగు రోశయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పేరబోయిన వీరయ్య, బీఆర్‌ఎస్ మాజీ మండలాధ్యక్షుడు పంగ శ్రీనివాస్, నాయకులు కోల రామస్వామి పాల్గొన్నారు.

## ‘ఉత్తమ్ నీచ రాజకీయాలు మానుకోవాలి’



విలేకరులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

హుజూర్‌నగర్, నవంబర్ 22 : కాంగ్రెస్ పార్టీ హుజూర్‌నగర్ అభ్యర్థి ఉత్తమ్ కుమార్‌రెడ్డి నీచ రాజకీయాలు మానుకోవాలని బీఆర్‌ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి హితవు పలికారు. పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉత్తమ్‌కు ప్రజా తీర్పుపై విశ్వాసం లేక అడ్డగోలుగా నాయకులను కొనుగోలు చేయడమే గాక, కిడ్నాప్ డ్రామాలు ఆడుతున్నాడని మండి పడ్డారు. భీమవరానికి చెందిన చాణుక్య పబ్లిక్ ఒపీనియన్ సంస్థ ప్రతినిధులు స్వామి, సృజన 2నెలల నుంచి తన కార్యాలయంలో సర్వే కోసం పని చేస్తున్నారన్నారు. సర్వేలో భాగంగా టీం సభ్యులను తీసుకొస్తానని చెప్పి కొద్ది రోజులుగా కాలయాపన చేశాడన్నారు. మంగళవారం రాత్రి తన ప్రచారాన్ని ముగింపుకొని వస్తున్న సమయంలో రోడ్డుపై స్వామి కనిపించడంతో కారు ఎక్కించుకుని కార్యాలయానికి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా స్వామి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దగ్గర సర్వే చేస్తున్నానని చెప్పాడన్నారు. రెండుచోట్ల పని చేయడం నైతికత కాదని వెంటనే కాంట్రాక్టు రద్దు చేసుకోవాలని సూచించడంతో పాటు, అతడిపై చీటింగ్ కేసు సైతం పెట్టినట్లు తెలిపారు. అతడు తన దగ్గర పని చేసినట్లు పూర్తి సాక్ష్యాలు, సీసీ ఫుటేజీలు ఉన్నట్లు తెలిపారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి స ర్వే ప్రతినిధులను కొనుగోలు చేసి వారితో అర్ధరాత్రి కిడ్నాప్ డ్రామా ఆడినట్లు తెలిపారు. హుజూర్‌నగర్‌లో గురువారం నిర్వహించే మంత్రి కేటీఆర్ రోడ్ షోను జయప్రదం చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలను కోరారు.




## మంత్రి కేటీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలి

- బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు అంజిరెడ్డి

పాలకవీడు, నవంబర్ 22 : హుజూర్‌నగర్ పట్టణంలో ఈ నెల 23న నిర్వహించే బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ రోడ్‌షోను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజిరెడ్డి కోరారు. మండల కేంద్రంలో బుధవారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి మద్దతుగా గురువారం ఉదయం 10గంటలకు పట్టణంలోని లింగగిరి ఎక్స్‌రోడ్ నుంచి మిర్యాలగూడ ఎక్స్‌రోడ్ వరకు నిర్వహించే రోడ్‌షోకు మంత్రి కేటీఆర్ హాజరవుతున్నట్లు తెలిపారు. రోడ్‌షోకు మండలంలోని అన్ని గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా హాజరై రోడ్‌షోను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు మలమంటి దర్గారావు, భూక్యా రవినాయక్, ఎరెడ్ల సత్యనారాయణరెడ్డి, ధీరావత్ రవినాయక్ తాటికొండ వెంకట్‌రెడ్డి, సైదిరెడ్డి, రామారావు, షేక్‌గౌస్, మమత, అచ్చమ్మ పాల్గొన్నారు.

## నేరేడుచర్ల ఎంపీడీఓ ఇంట్లో చోరీ

నేరేడుచర్ల, నవంబర్ 22 : నేరేడుచర్ల ఎంపీడీఓ పి.శంకరయ్య ఇంట్లో చోరీ జరిగిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ఆటోనగర్‌లో అద్దెకుంటున్న ఎంపీడీఓ శంకరయ్య కుటుంబసభ్యులతో కలిసి ఊరికి వెళ్లి తిరిగి వచ్చే సరికి చోరీ జరిగింది. 2.5తులాల బంగారం, 450 గ్రాముల వెండి, రూ.6,300 నగదు చోరీకి గురైనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేశారు.

# బీఆర్‌ఎస్ గడగడపకు ప్రచారం



హుజూర్‌నగర్‌లో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సతీమణి రజిత

హుజూర్‌నగర్, నవంబర్ 22 : బీఆర్‌ఎస్ గెలుపు కోరుతూ పట్టణంలోని 21వ వార్డు 216వ బూత్‌లో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి సతీమణి రజిత బుధవారం ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఓటర్లకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, మ్యానిఫెస్టో వివరించి బీఆర్‌ఎస్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జక్కుల నాగేశ్వర్‌రావు, బీఆర్‌ఎస్ నాయకులు అమర్‌నాథ్‌రెడ్డి, అమర్, తండు సాయిరాం, హరికృష్ణ, దొంతిరెడ్డి పద్మ, దొడ్డ నర్సింహారావు, నగేష్ రాథోడ్, మీసాల కిరణ్, శరత్, చంద్రమౌళి, పిచ్చయ్య, గోవిందరావు, కౌన్సిలర్లు జక్కుల శంభయ్య, అట్లూరి మంజుల, అస్మానసీర్, దొంగరి మంగమ్మ, మైనార్టీ నాయకుడు షఫీ పాల్గొన్నారు.

మేళ్లచెర్వు : మేళ్లచెర్వులోని మైహోం సిమెంట్ పరిశ్రమలో బీఆర్‌ఎస్‌కేవీ నాయకులు బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్ కార్మికులకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు వివరించి ఎమ్మెల్యే సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.

గరిడేపల్లి : మండల కేంద్రంతో పాటు కీతవారిగూడెం, కల్మల్ చెర్వు, శీత్లాతండా, పొనుగోడు, రాయినిగూడెం, గారకుంటతండా గ్రామాల్లో బీఆర్‌ఎస్ నాయకులు బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్‌ఎస్ పాలనలోనే సబ్బండ వర్గాల వారు సంతోషంగా ఉన్నారన్నారు. ఎమ్మెల్యే సైదిరెడ్డి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారన్నారు. నియోజకవర్గం మరింత అభివృద్ధికి మరోసారి ఎమ్మెల్యే సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమాల్లో బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణానాయక్, ఏఎంసీ మాజీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, వైస్ ఎంపీపీ గుత్తికొండ ప్రమీలావెంకటరమణారెడ్డి, బీఆర్‌ఎస్ మండల నాయకులు రాం సైదులు, బెక్కం విజయ్‌కుమార్, కీత రామారావు, ఎంపీటీసీ కడియం స్వప్న, ఆయా గ్రామ అధ్యక్షులు ఎల్గూరి సత్యనారాయణరెడ్డి, చామకూరి అంజి, ప్రదాని సైదులు, ఎం.వెంకటేశ్వర్లు, రాంబాబునాయక్, నాయకులు సంకబుడ్డి నర్సయ్య, చంద్రయ్యతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలకవీడు : వచ్చే ఎన్నికలో ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బొత్తలపాలెం గ్రామ సర్పంచ్ బోగాల వీరారెడ్డి కోరారు. బుధవారం ఆయన పార్టీ నాయకులతో కలిసి గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో నాయకులు అందె వెంకటేశ్వర్లు, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

హుజూర్‌నగర్ రూరల్ : మండలంలోని వేపలసింగారం, మర్రిగూడెం, లింగగిరి, బూరుగడ్డ, లక్కవరం, అమరవరం, గోపాలపురంలో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు సలీమారంజాన్ , అన్నెం శిరీష, గుండెపంగు సౌజన్య, నరేశ్, ఎంపీటీసీ రాజారావు, నాయకులు నర్సింగ్ వెంకటేశ్వర్లు, దొడ్డా నర్సింహారావు, అలీ, నాగలింగం, పరశురాం, కొండారెడ్డి, ఉదయ్, భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మఠంపల్లి : మండల వ్యాప్తంగా బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కోలాహలం లక్ష్మీనరసింహరాజు, కోలాహలం కృష్ణంరాజు, మచ్చ వెంకటేశ్వర్లు, బైరి నరేశ్, నాగయ్య పాల్గొన్నారు.



గరిడేపల్లి : కల్మల్‌చెర్వులో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



పాలకవీడు : బొత్తలపాలెం గ్రామంలో ప్రచారం చేస్తున్న సర్పంచ్ బోగాల వీరారెడ్డి



హుజూర్‌నగర్ రూరల్ : బూరుగడ్డలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు